ప్రజాశక్తి

గురువారం 17 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

డెత్ సర్టిఫికెట్‌కు రూ.90 వేలు..!

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మద్దిపాడు తహశీల్దార్, వీఆర్వో

ఏసీబీకి చిక్కిన తహశీల్దార్, వీఆర్వో

ప్రజాశక్తి-మద్దిపాడు

డెత్ సర్టిఫికెట్ కోసం రూ.90 వేలు డిమాండ్ చేయడంతో ఖంగు తిన్న బాధితుడు మద్దిపాడు తహశీల్దార్‌ను, వీఆర్వోను ఏసీబీకి పట్టించిన ఘటన మద్దిపాడులో బుధవారం జరిగింది. దొడ్డవరం గ్రామానికి చెందిన వి.అంకమ్మరావు భార్య అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు సమాచారం. ఆస్తి అమ్మే విషయంలో వి.అంకమ్మరావుకు తన భార్య అంజమ్మ డెత్ సర్టిఫికెట్ అవసరమైంది. హైదరాబాద్‌లో కాకుండా లేట్ డెత్ సర్టిఫికెట్ తీసుకోనేందుకు ముందుగా స్థానిక గ్రామ పంచాయతీలో ఇన్‌ఛార్జిగా ఉన్న కార్యదర్శిని కలవగా.. తాను చేయలేనని సదరు సెక్రటరీ చేతులెత్తేశాడు. ఆ తరువాత బాధితుడు అంకమ్మరావు ఎమ్మార్వో కార్యాలయంలో లేట్ డెత్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కావలసిన వివరాలను అందజేశారు. తహశీల్దార్ కార్యాలయ అధికారులు గ్రామంలో విచారణ చేయగా.. అంకమ్మరావు భార్య పేరుతో ఉన్న ఆస్తి విలువ రూ.కోట్లలో ఉన్నట్లు తెలిసింది. దీంతో డెత్ సర్టిఫికెట్ మంజూరు కోసం సదరు దొడ్డవరం విఆర్‌ఒ కె.అంకమ్మరావు రూ.90 వేలు డిమాండ్ చేశాడు. దీంతో సదరు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బుధవారం నాడు ఏసీబీ అధికారుల సూచనల మేరకు బాధితుడు విఆర్‌ఒకు రూ.90 వేలు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ డబ్బులు తహశీల్దార్ సుజన్‌కుమార్ తీసుకోమన్నారని విఆర్‌ఒ ఏసీబీ అధికారులకు చెప్పారు. దీంతో ఏసీబీ అధికారులు తహశీల్దార్, విఆర్‌ఒను అదుపులోకి తీసూని విచారణ చేస్తున్నారు.

'వెలిగొండ'కు రూ.106.39 కోట్లు

- నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వకుండా నీళ్లు నింపేదెలా?
- రూ.889కోట్లు నిర్వాసితులకు అవసరమని నివేదించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వెలిగొండ ప్రాజెక్టు నల్లమల రిజర్వాయర్ నింపేందుకు అంటూ 2, 4 ప్యాకేజీల్లోని పనులు చేపట్టేందుకు రాష్ట్ర మంత్రివర్గం రూ.106.39 కోట్లు నిధులు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. వాస్తవానికి ఈ పనుల కోసం బడ్జెట్‌లోనే నిధులు చూపారు. వీటిపైనా అప్పట్లో విమర్శలు రేగాయి. చాలీచాలని నిధులుగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి మంగళవారం నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పాలనా ఆమోదం ఇచ్చేందుకు తీర్మానం చేశారు. ఈ నిధులతో ఫీడర్ కాలువ, తీగలేరు కాలువ హెడ్‌వర్క్సు కొనసాగించడానికి మేఘా ఇంజనీరింగు సంస్థకు ఆమోదం తెలిపారు. అదే విధంగా తూర్పు ప్రధాన కాలువ హెడ్‌రెగ్యులేటర్ పనులను ఎస్‌సిఎల్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌కు వర్క్ ఆర్డర్ జారీ కోసం మంత్రివర్గం ఆమోదించింది. ఈ పనులు చేపట్టడం అవశ్యమే. అయితే ఈ పనులతోనే నల్లమల జలాశయం నింపడానికి సాధ్యమా? అంటే పాలకపక్ష నేతలే చెప్పాలి. ప్రస్తుతం జలాశయం పరిధిలోనే ముంపు గ్రామాల నిర్వాసితులు 7 వేలకు పైగా ఉన్నారు. వారిని తక్షణం అక్కడ నుంచి ఖాళీ చేయించాలి. అందుకు వారికి ప్యాకేజీలు ఇవ్వాలి. గత ప్రభుత్వం నిర్వాసితులను గాలికి వదిలేసింది. వారికి ప్యాకేజీలు ఇవ్వకుండానే ఎన్నికలకు ముందు సొరంగాల ప్రారంభం చేశారు. ఈ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా ప్యాకేజీలు ఇవ్వకుండా నాన్చుతోంది. నిర్వాసితులు అక్కడ నుంచి కదలకుండా ఏ పనులు చేసినా ఉపయోగం లేదు. అవి కాంట్రాక్టర్లకు ముందు లబ్ధి చేకూర్చుతాయి. రైతులకు, నిర్వాసితులకు ఉపయోగం లేదు. ఈ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. అయితే అంతకన్నా ముందు నిర్వాసితుల వ్యవహారం చూడాలి. వారిని అక్కడ నుంచి తరలించడమే కాకుండా వారికి పునరావాసం కూడా కల్పించాలి. ఆ దిశగా చర్యలు లేవు. అన్నింటికీ నిధులదే ఆటంకం. ఇటీవల సిఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలోనూ జిల్లా కలెక్టర్ అన్సారియా కూడా వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీల కోసం రూ.889 కోట్లు అవసరమని నివేదించారు. ఈ ప్రాజెక్టు అవసరాల్లో తక్షణ అవసరంగా గుర్తించి సిఎంకు నివేదించారు. అయితే ఉమ్మడి ప్రకాశం నుంచి ఇద్దరు మంత్రులున్నారు. సమావేశంలో వెలిగొండ ప్రాజెక్టుకు అవసరమని నిధులు మంత్రివర్గంలో ప్రస్తావించడానికి అవకాశం ఉంది. అయితే సిఎం చంద్రబాబు ఎదుట మాట్లాడే సాహసం చేసే పరిస్థితి ఉందా? అనే చర్చ కూడా సాగుతోంది. వెలిగొండను వదిలేశారనే చర్చ సాగుతోన్న నేపథ్యంలో స్వల్పంగా నిధులు కేటాయిస్తూ దానికి మంత్రివర్గంలో ఆమోదించారు. ఇప్పటికైనా వెలిగొండ కీలకమైన అవసరాలు ఏమిటనేదీ పాలకులకు తెలిసిన విషయమే. అవసరమైన నిధులు కేటాయించాలి. రెండేళ్లలో పూర్తిచేస్తామని గడువు పెట్టారు. ఇప్పటికే 10 నెలలు గడిచింది. పనుల్లో పురోగతి లేదు. వేగం పెరగాలి. అందుకు నిధుల కేటాయింపు ఒక్కటే ప్రత్యామ్నాయం.

జేసీ ప్రఖర్‌జైన్ బదిలీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అమలు రియల్ టైమ్ గవర్నన్స్ సొసైటీ (ఆర్ టి జి ఎస్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆయనను నియమిస్తూ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

మాతా శిశు మరణాలు సంభవించకుండా చర్యలు

బాపట్ల కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

▲ 8లో

పందిర్లపై తడిసిన పొగాకు

అకాల వర్షంతో ఆందోళన

- మళ్లీ తడిసిన పొగాకు పందిర్లు
- మిర్చి తడవడంతో రైతుల అగచాట్లు

మిర్చిని పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలో బుధవారం తెల్లవారుజాము నుండి వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందారు. ఒక్కసారిగా భారీ వర్షం పడటంతో పొగాకు పందిళ్లు నేలకూలాయి. పందిళ్లపై ఉన్న పొగాకు తడిసి ముద్దయింది. ఎక్కువ శాతం మంది రైతులు పొగాకు చెక్కులు, మండెలను పొలాల్లోనే ఉంచి పట్టలు కప్పారు. ఒక్కసారిగా భారీగా వర్షం పడటంతో మండెల కిందకు నీరుపారి తడిసిపోయాయి. ఈ ఏడాది ఏ పంట చూసినా దిగుబడులు గణనీయంగా తగ్గాయి. దీంతో పాటు ధరలు కూడా దిగజారాయి. గత ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఎక్కువ మంది రైతులు కౌలుకు తీసుకొని సాగు చేశారు. దీంతో పెట్టుబడులు పెరిగి.. దిగుబడులు తగ్గి ధరలు కూడా లేకపోవడంతో ఎకరానికి రూ.50 వేలకు పైగా నష్టం వస్తుందని రైతులంటున్నారు. నల్లబర్లీ కొనుగోలు లేకపోవడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అకాల వర్షంతో పొగాకు అంతా తడిసి మరింత నష్టం చేకూరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనపర్తిలో ధాన్యం రాసులు, కండ్లగుంటలో మిర్చి కళ్లాలు తడవడంతో వాటిని కాపాడుకోవడం కోసం రైతులు పరుగులు తీశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. మండలంలోని ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు ఒమ్మెవరం, కండ్లగుంట తదితర గ్రామాల్లో పొగాకు పందిళ్లు తడిసిపోయాయి.

పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు కృషి

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-కనిగిరి

పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎంబిఆర్ కళ్యాణ మండలంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్‌తో పాటు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏపీ పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వారసులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎపి మాలల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్, ఎపి ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఇఒ ఇందిరా ప్రసాద్ తెలిపారు. పుల్లలచెరువులోని భవిత కేంద్రాన్ని ఎంఇఒ బుధవారం తనిఖీ చేశారు. ఫిజియోథెరపీ చేయించుకుంటున్న పది మంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ అంకారావు, ఐఇఆర్‌పి తేజ రూపిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

దావా నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 15/2024

అల్లం అనూష ......వాది

మరియు

మాతినేని వెంకటరావు వగైరా .... ప్రతివాదులు

To

4వ ప్రతివాది

నలదల సులోచన W/o రఘుబాబు,
నివాసం : చిరికూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ లోని వాది మీ వగైరాల పై షెడ్యూల్ ఆస్తులను భాగ పంపిణీ నిమిత్తం దావా దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తే.24-04-2025ది వాయిదా వేసియున్నారు కనుక వాయిదా రోజున ఉదయం గం 10:30కి మీరు స్వయంగా గాని లేదా అద్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది 24-04-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
CH వెంకట్రావు
A సునీత
వాది తరపున న్యాయవాదులు
మంగమూరురోడ్డు, ఒంగోలు

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 415/2024
IN
OS No : 15/2024

అల్లం అనూష ......పిటిషనర్ /వాది

మరియు

మాతినేని వెంకటరావు వగైరా
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

4వ రెస్పాండెంట్

నలదల సులోచన W/o రఘుబాబు,
నివాసం : చిరికూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ లోని పిటిషనరు (వాది) షెడ్యూలు ఆస్తులను భాగ పంపిణీ నిమిత్తం దావా దాఖలు చేసి దావా తీర్మానం అయ్యేవరకు దావా షెడ్యూలు ఆస్తులను పరాధీనములు చేయకుండా ఇంజక్షను ఉత్తర్వులు కోరుచు పై నెంబర్ పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తే.24-04-2025ది వాయిదా వేసియున్నారు కనుక వాయిదా రోజున ఉదయం గం10:30 కి మీరు స్వయంగా గాని లేదా అద్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 24-04-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
CH వెంకట్రావు
A సునీత
పిటిషనర్ తరపున న్యాయవాదులు
మంగమూరురోడ్డు, ఒంగోలు

పబ్లిక్ నోటీసు

దీని ద్వారా తెలియజేయచున్నది ఏమనగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ బిపిసిఎల్ వారు 756 చదరపు గజాలు విస్తీర్ణంలో ఒక రిటైల్ అవుట్ లెట్ ను స్థాపించుటకు ప్రతిపాదిస్తున్నారు.ఈ స్థలం సర్వేనెంబర్ 548/2 లో చీరాల గంజిపాలెం చీరాల మున్సిపాలిటీ బాపట్ల జిల్లాలో ఉన్నది.

సరిహద్దులు :
తూర్పు : 15 అడుగుల రోడ్డు
పడమర :18 అడుగుల రోడ్డు
ఉత్తరం : 40 అడుగుల రోడ్డు
దక్షిణం : బుర్ల శివయ్య, నక్కల సుబ్బారావు గార్ల స్థలం హద్దు.అందువలన ఈ స్థలము పై హక్కు కలిగిన పట్టా స్వామిత్యం,స్వాధీనత,లేదా ఇతర ధావాలు కలిగిన ఏదైనా వ్యక్తి గాని, వ్యక్తులు గాని తమ అభ్యంతరాలను సంబంధిత ఆధారాలతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి పది రోజులలోపుగా ఈ క్రింది పేర్కొన్న చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా లేక (ACK DUE) లేదా ప్రత్యక్షంగా గాని, పోస్టు ద్వారా గాని సమర్పించగలరు.తదుపరి దావాలను BPCL పరిగణించదు. టెరిటరీ మేనేజర్ (రిటైల్) విజయవాడ భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, కొండపల్లి డిపో, (TOP) పిన్నపాక గ్రామం, మరియు పోస్టు, విజయవాడ, 521228, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ .
ఫోన్ నెం : 9446479076

మహారాజశ్రీ

మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి. 5/2025

పఠాన్ రెహాన్‌ఖాన్ ...... పిటీషనరు

వర్సెస్

నిల్ .... రెస్పాండెంటు

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఎస్.ఓ.పి.లోని పిటీషనరు యొక్క పెద్ద నాన్న అయిన పఠాన్ గౌష్ ఖాన్, మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో అమీన్‌గా ఉద్యోగం చేయుచున్న సమయంలో మార్కాపురం, ఇంగ్ వైశ్యా నందు 31-03-2008వ తేదీన రూ. 2,50,000/-లు కు 01017883 నెంబరున ఇంగ్ వైశ్యా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుని యున్నాడు. తదుపరి 10-11-2020వ తేదీన సదరు పఠాన్ గౌష్ ఖాన్ ఇంటెస్టేట్‌గా మరణించియున్నాడు. సదర ఇన్సూరెన్స్ పాలసీ మొత్తము తీసుకొనుటకు సక్సేషన్ సర్టిఫికెట్ కోరుతూ పిటీషనరు పై నెంబరు ఎస్.ఓ.పి.ని, పై కోర్టులో దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై ఏవరికైననూ ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో 30-04-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, అద్వకేట్ ద్వారా గానీ హాజరై తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా: 30-04-2025

ఎం.కాశీశ్వరరావు
అద్వకేట్, మార్కాపురం.

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO. 421/2024
AS NO . 9/2024

ఆర్యగుంట రామలింగారెడ్డి మరియు ఇతరులు
....పిటీషనర్స్

మరియు

రామనాధం రామలింగం(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్

టు :
రామనాధం రాజశేఖర్
తండ్రి లేటు రామలింగం
నెల్లూరు బస్టాండు, ఒంగోలు.

పై నెంబరున పిటీషనర్లు మిమ్ములను ఆర్1 కు వారసులుగా చేర్పించమని డిలే తో పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ జారి కానందున మీ నోటీసు నిమిత్తము తేది:23-04-2025కు వాయిదా వేసివున్నారు ఆరోజు మీరు ఉదయం.10.30ని.లకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల పిటీషను మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 23-04-2025

ఇట్లు,
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనర్లు తరుపున లాయరు,
ఒంగోలు

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO. 423/2024
AS NO. 9/2024

ఆర్యగుంట రామలింగారెడ్డి మరియు ఇతరులు
....పిటీషనర్స్

మరియు

రామనాధం రామలింగం(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్

టు :
రామనాధం రాజశేఖర్
తండ్రి లేటు రామలింగం
నెల్లూరు బస్టాండు, ఒంగోలు.

పై నెంబరున పిటీషనర్లు మిమ్ములను ఆర్1 కు వారసులుగా చేర్పించమని పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ జారి కానందున మీ నోటీసు నిమిత్తము తేది.23-04-2025కు వాయిదా వేసివున్నారు ఆరోజు మీరు ఉదయం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పిటీషను మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 23-04-2025

ఇట్లు,
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనర్లు తరుపున లాయరు,
ఒంగోలు

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO. 422/2024
AS NO . 9/2024

ఆర్యగుంట రామలింగారెడ్డి మరియు ఇతరులు
....పిటీషనర్స్

మరియు

రామనాధం రామలింగం(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్

టు :
రామనాధం రాజశేఖర్
తండ్రి లేటు రామలింగం
నెల్లూరు బస్టాండు, ఒంగోలు.

పై నెంబరున పిటీషనర్లు మిమ్ములను ఆర్1 కు వారసులుగా చేర్పించమని అబేట్ మెంట్ ఆర్డర్ ను రద్దు చేయమని పిటీషను దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ జారి కానందున మీ నోటీసు నిమిత్తము తేది.23-04-2025కు వాయిదా వేసివున్నారు ఆరోజు మీరు ఉదయం. 10.30ని.లకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పిటీషను మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 23-04-2025

ఇట్లు,
శ్రీ కరవది రాఘవరావు
పిటీషనర్లు తరుపున లాయరు,
ఒంగోలు

దావా సమను

(C.P.C. Order 5 Rule 1 & 5)

మహారాజశ్రీ

మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 363/2023

Arepalli Govindaiah ..... Plaintiff
Vs
Dudekula Pedda Nagulameera
.... Defendant

To
Dudekula Pedda Nagulameera,
S/o.Pitchaiah, aged about
42 years, Hindu, Resident of Pedda Yachavaram Village, Markapur Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని, వాది దావా పరిహారం నిమిత్తం అనగా వాది వద్ద నీవు 20-05-2020వ తేదీన రూ. 54,000/-లు నగదు తీసుకొని బాకీపడి, వాది పేర ప్రామిసరీ నోటు వ్రాసి ఇచ్చియున్నావు. ప్రామిసరీ నోటు బాకీ చెల్లించ నందున, నీ పైన వాది పై కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి నీకు ముట్టని కారణంగా ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 21-04- 2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అద్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాని విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-04-2025

మార్కాపురం **కడియం రామయ్య,**
నరాల లక్ష్మి,
అద్వకేట్స్, మార్కాపురం.

పొట్టి శ్రీరాములుకు నివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆంధ్రరాష్ట్ర అవతరణకు మూలస్థంభంగా నిలిచిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు త్యాగాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు తెలిపారు. పెద్ద దోర్నాలలోని నటరాజ్ సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ దేశ చరిత్రలో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిత్తూరి హారిక, నాయకులు వెచ్చ హరగోపాల్, కొప్పర్తి ప్రసాదు, షేక్ మాబు, బట్టు సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, చంటి, దొడ్డ శేషాద్రి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ

మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

జి.డబ్ల్యు.ఓ.పి. నెం: 2/2025

దేరంగుల భాగ్యలక్ష్మి మైనర్ వార్డ్
1. దేరంగుల వెంకట కార్తీక్
2. దేరంగుల వెంకట హరి చందన ..... పిటీషనర్లు

వర్సెస్

నిల్ .... రెస్పాండెంట్

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు జి.డబ్ల్యు.ఓ.పి.కి మైనర్లు అయిన 1. దేరంగుల వెంకట కార్తీక్, 2. దేరంగుల వెంకట హరి చందన లకు గార్డియన్‌గా తల్లి అయిన దేరంగుల భాగ్యలక్ష్మిని నియమించుచూ మైనర్లు యొక్క పై చదువులు కొరకు పైకం అవసరపడి ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని అమ్ముటకు గానూ పిటీషనర్స్, మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో జి.డబ్ల్యు.ఓ.పి. దాఖలు చేసి ఉన్నారు. ఇందు విషయమై ఎవరికైననూ ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై తెలిపిన కోర్టులో తేదీ: 08-05-2025న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Prakasam Dt, Ongole registration dt, Markapur sub registration, Markapur town and Markapur municipality beaing house site plot no 5 to an extent of 81.65 sq yards in sy no: 432/1 out of house site plot no: 5 & 6 to an extent of 163.3 sq yards. Boundaries
East: Vacant site of Rachakonda Kasaiah
West: House site plot no: 6 belongs to Derangula Srinivasulu (Donor)
North: 15' width road
South: Vacant site of Shaik Basha
House site plot no: 5 measurments: East to West 15 feet, North to South 49 feet

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా: 08-05-2025

మధిరె శ్రీరామిరెడ్డి
అద్వకేట్,
భాష్యం స్కూల్ రోడ్డు,
ఎన్.ఎస్.నగర్, మార్కాపురం.

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేదీ : 06-05-2025 మంగళవారం ఉదయం 11-00 గం.లకు సంఘ ప్రధాన కార్యాలయము, ఒంగోలు నందు సంఘ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి ఉదయలక్ష్మీ గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

CHANGE OF NAME

I, Atla Sireesha, W/o Atla Brahma Reddy, residing at Rajubangarupalem Village, Chinnaganjam Mandal, Prakasam Dt., A.P., I Inform to all that My Daughter previous Name ATLA SIVA TEJASIR REDDY (Old Name) D/o Atla Brahma Reddy, here by declare that I have changed my name as

ATLA SIVATEJASRI REDDY
(New Name)
D/o.Atla Brahma Reddy,.
The Same name continuing in future.

పేరు మార్పు ప్రకటన

ప్రకాశం జిల్లా, చిన్నగంజాం మండలం, రాజుబంగారు పాలెం గ్రామం నివాసి అట్ల శిరీష, భర్త బ్రహ్మారెడ్డి అను నేను ఇచ్చిన ధృవీకరణ ప్రకటన. నా కుమార్తె అట్ల శివ తేజసర్ రెడ్డి గా ఉన్న నాయొక్క కుమార్తె పేరును అట్ల శివతేజ శ్రీ రెడ్డి, తండ్రి అట్ల బ్రహ్మారెడ్డిగా మార్చుకోవడం జరిగింది.

అట్ల శివతేజశ్రీ రెడ్డి (కొత్తపేరు), తండ్రి అట్ల బ్రహ్మారెడ్డి, భవిష్యత్తులో ఇక నా కుమార్తె పేరును పై విధంగా గుర్తించగలరు.

టెండరు ప్రకటన

ప్రకాశం జిల్లా ఈ క్రింది మద్దిపాడు మండలం, పెదకొత్తపల్లిలో వేంచేసియున్న ఊర చెరువు యొక్క ఈక్రింది పనులకు గాను 5వ తరగతి రిజిస్టర్డ్ సివిల్ కాంట్రాక్టర్లు నుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకుగాను తేది:17-04-2025 ఉదయం 10-00 గంటల నుండి29-04-2025. సాయంత్రం 5-00 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు తేది.30-04-2025 ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో నందు యివ్వవలెను. టెండరు ధరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్టుగాని నగదు చెల్లించిన రసీదుగాని జత పరచవలెను. సీల్డు కవర్లు తేది 02-05-2025 ఉదయం 10 గంటల నుండి కార్యనిర్వహణాధికారి కార్యాలయములో నందు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు శ్రీసహాయ కమీషనర్, దేవాదాయశాఖ, ఒంగోలు వారి అనుమతిపొందిన వారిచేగాని టెండర్లు తెరువబడును.

వ. నెం	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1)	ఊర చెరువు యొక్క తూర్పు వైపు మెట్లు నిర్మాణము గురించి	రూ.350000/-	రూ.8750/-	రూ.1000/-	3 నెలలు

ఏకారణము చేతనైన కారణము తెలుపకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారికి కలదు.

ఇట్లు,
A. ప్రసన్నలక్ష్మి
కార్యనిర్వాహణాధికారి
Cell: 9849453425

నిర్మాణాల కూల్చివేతకు విఫలయత్నం

17 మంది ఈవోలు రంగ ప్రవేశం

అడ్డుకున్న మహిళ.. ఆత్మహత్య చేసుకుంటానని నిరసన

దేవాదాయశాఖ అధికారులకు సహకరించని పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ దేవస్థానం భూముల విషయంలో మరోసారి బుధవారం రచ్చ జరిగింది. కూరగాయల మార్కెట్ సమీపంలోని శ్రీకాకొల్లు భవనాల పక్కన అమ్మకాలు, కొనుగోలు చేసిన భూములు వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించినవని ఫిర్యాదులు రావడంతో దేవస్థానం అధికారులు 17 మంది బుధవారం రంగంలోకి దిగారు. రంగని పద్మ అనే మహిళ అక్కడ స్థలం కొనుగోలు చేసి రూములు కట్టుకున్న నేపథ్యంలో ఆ రూములు పగలగొట్టాలని దేవాదాయ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో దేవదాయ శాఖ అధికారులు బుధవారం ఆ ప్రాంతానికి వెళ్లి పగలగొట్టే ప్రయత్నం చేశారు. అయితే దేవాదాయ శాఖ అధికారులకు పోలీసులు సహకరించకపోవడంతో కూలీలను పెట్టి గడ్డపారులతో పగలగొట్టేందుకు అక్కడికి చేరుకున్నారు. అయితే రంగని పద్మ మాత్రం ఈ భూమిని నేను కొనుగోలు చేసుకున్నానని శింగరాయకొండ మొత్తం దేవస్థానానికి

పగలగొట్టేందుకు వచ్చిన అధికారులను అడ్డుకుంటున్న మహిళ

సంబంధించిన భూములేనని తన ఒక్క రూమును పగలగొడితే తాను ఆత్మహత్య చేసుకుంటానని తన కుమారుడితో అక్కడ ఎదురు తిరిగింది. గడ్డపారతో తలపై కొట్టుకొని నిరసన తెలియజేసింది. అయితే పోలీసులు కూడా దేవదాయ శాఖ అధికారులకు సహకరించకపోవడంతో దేవాదాయ శాఖ అధికారులు వెనుదిరిగి వెళ్లారు.

కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ భూములు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించినవని నిర్ణయించారు. ఆ తర్వాత టీడీపీ, వైసీపీ అధికారంలో ఉన్నప్పటికీ దేవస్థానం భూములు విషయంలో ప్రయత్నాలు చేసినప్పటికీ అవి ముందుకు పోలేదు. ప్రస్తుతం ఎవరైనా కొనుగోలు చేసుకుంటే వారిపై ఫిర్యాదులు వెళ్ళటంతో దేవాదాయ శాఖ అధికారులు రంగంలోకి దిగి పగలగొడతామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలా జారీ చేయడం వల్ల ప్రజల్లో భయాందోళనకు గురవుతున్నారు. అందరూ ప్రస్తుతం దేవాదాయ శాఖ భూముల్లోనే నివాసం ఉంటున్నారు. కొందరి పైనే ఇలా చేయటంపై కొన్ని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డెంగ్యూతో మాజీ సర్పంచి మృతి.?

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

ఏలూరులో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి మండలం, ఏలూరు గ్రామంలో మాజీ సర్పంచ్ ధర్మవరపు సుబ్బారెడ్డి (75)) డెంగ్యూతో మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం మేరకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారెడ్డిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేటు హస్పటల్‌లో చేర్పించగా వారు పరిస్థితి విషమంగా ఉండడంతో వెనక్కి తీసుకువచ్చి ఒంగోలులో చేర్పించారు. ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ సుబ్బారెడ్డి శనివారం మృతి చెందాడు. అప్పటికే ఒకసారి తలలో రక్తం గడ్డ కట్టిందని ఒకసారి ఆపరేషన్ చేశారు. అంతేకాక దీర్ఘకాలికలతో బాధపడుతున్న సుబ్బారెడ్డికి సుమారు 15 సంవత్సరాల క్రితం గుండె ఆపరేషన్ చేశారని బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలో రిమ్స్‌లో మృతి చెందిన సుబ్బారెడ్డి డెంగ్యూతో మృతిచెందాడని పుకార్లు రావడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో కొందరి రక్త నమునాలు సేకరిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో డెంగ్యు ఉందని తెలియడంతో గ్రామస్తులు భయందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే సుగుణ కుమార్‌ను వివరణ కోరగా సుబ్బారెడ్డి డెంగ్యూతో మతి చెందినట్లు ఎక్కడ రిపోర్టులు లేవని అన్నారు. సుబ్బారెడ్డి డెంగ్యూతో మృతి చెందినట్లు నిర్ధారించింది పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు అంబేద్కర్ నగర్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగం సంఘ అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక బాబు మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతం పెంచ్లాన్నారు. మాలలకు ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, ప్రకాశం జిల్లా మాల జేఏసీ నాయకులు ఏడుకొండలు, శాంతారావు, రాష్ట్ర మాలలు జేఏసీ గౌరవ సలహాదారుడు పాలేటి కోటేశ్వరరావు, అంబేద్కర్ యువ నాయకుడు దేవరపల్లి చంద్రబాబు, పొలగర కష్ణయ్య, రామకోటయ్య, లక్ష్మణరావు, రామారావు, మేడిది బాలకోటయ్య, చల్లపల్లి కుమార్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-దొనకొండ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన దొనకొండలోని ప్రధాన రహదారిలో కెజీబీవీ పాఠశాల మలుపువద్ద బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు.. కొనకనమిట్ల మండలం, రేగడిపల్లి గ్రామంకు చెందిన బి.గురుస్వామి బైక్‌పై చందవరం వచ్చి, పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వెళ్లే క్రమంలో వేగంగా వెళ్తూ అదుపుతప్పి క్రిందపడ్డాడు. 108 సిబ్బంది క్షతగాత్రుడిని దర్శి వైద్యశాలలో చేర్పించినట్లు సమాచారం.

టిప్పర్ ఢీకొని 6 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు సమీపంలో కర్నూలు రోడ్డు పక్కనే మేతమేస్తున్న గొర్రెలను చీమకుర్తి వైపు నుంచి కంకర లోడుతో ఒంగోలు వైపు వెళుతున్న టిప్పర్ ఢీకొట్టిన ఘటన సంతనూతలపాడు సమీపంలోని ఎర్రమిట్ట పెట్రోల్ బంకు దగ్గర బుధవారం జరిగింది. ఈ ఘటనలో సంతనూతలపాడుకు చెందిన గొర్రెల పెంపకందారులైన నల్లగట్ల శ్రీనివాసరావు, బాపట్ల వెంకటేష్‌లకు చెందిన ఆరు గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడగా మరో ఆరు గొర్రెలు చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. కాపరులు గొర్రెలను మేపుకుంటున్న సమయంలోనే చీమకుర్తి నుంచి ఒంగోలు వైపు కంకరు లోడుతో వెళుతున్న ఏపి39 యువి0017 నంబర్ గల టిప్పర్ గొర్రెలను తొక్కించింది.

నష్టపరిహారం చెల్లించాలి

కిలారి పెద్దబ్బాయి, జీఎంపీఎస్ రాష్ట్ర కార్యదర్శి

టిప్పర్ గొర్రెలను తొక్కించిన ఘటనలో నష్టపోయిన గొర్రెల పెంపకందారులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి డిమాండ్ చేశారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలకు పెంపకందారులకు ప్రభుత్వం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. వారికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వాలన్నారు. పెంపకందారులకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో వైసిపి బెట్టింగ్ డాన్

నోరు విప్పితే ఆసక్తికరమైన విషయాలు

పరారీలో వైసిపి, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ బెట్టింగ్ రాయుళ్లకు అడ్డాగా మారింది. బెట్టింగ్‌ల వల్ల పరుగులు పోయి కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరికొందరు ఆర్థికంగా నలిగిపోయాయి. రోడ్డున పడి కొందరు కాపురాలు వదిలిపెట్టి ఘటనలు ఉన్నాయి. ఒకటి కాదు రెండు కాదు లెక్క వేసుకుంటే పోతే చాలా ఉన్నాయి.

వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల సమయంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు కొందరు బెట్టింగ్‌లు నిర్వహించారు. వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది.పోలీసులను సైతం ఆకట్టుకొని బెట్టింగ్ మాఫియా చెలరేగిపోయింది. వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమానికి వీరు చందాలు ఇచ్చేవారు. అప్పుడు వైసిపి నాయకులు ముందు ఉండి బెట్టింగ్ నపిడించారు. వైసిపి ఓటమి పాలై టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుమల్లి మండలంలో బెట్టింగ్ మాఫియా వెలుగులోకి వచ్చింది. అక్కడ నుంచి కథ శింగరాయకొండకు చేరింది. దీంతో బెట్టింగ్ మాఫియాలో పాత్ర పోషించిన వారిలో కొందరిని అదుపులోకి తీసుకొని

మసనం వెంకట్రావు

విచారించారు. ప్రధాన సూత్రధారి, వైసిపి నాయకుడు మసనం వెంకటరావు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆయన పోలీసులకు దొరకలేదు. నిందితుడికి పట్టుకోలేదన్న నింద పోలీసులపై పడింది. ఎట్టకేలకు మంగళవారం మసనం వెంకట్రావు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఒంగోలుకు తరలించారు. ఆయనకు కొన్ని కేసుల్లో బెయిల్ వచ్చింది. మరికొన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వెంకటరావును పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు లోతుగా విచారిస్తే బెట్టింగ్ మాఫియా రారాజులు అందరూ బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొందరు టిడిపి నాయకులు వారితో కలిసి బెట్టింగ్‌లు వేసేవారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం చెందిన బెట్టింగ్ రాయుళ్ల వైసిపి నాయకులు కలిసి బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న మసనం వెంకటరావుకు వైసిపి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని మండలలోని నాయకులందరూ ఏకగ్రీవం చేసి తాడేపల్లి ప్యాలెస్ కు పంపించారు. వెంకటరావును కాపాడేందుకు వైసిపి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వెంకటరావును పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకున్న కొందరు వైసిపి, మరికొందరు టిడిపికి బెట్టింగ్ రాయుళ్ల ఊరు వదిలి గోవా బాట పట్టినట్టు తెలుస్తుంది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు టోల్ ప్లాజా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గెంటేనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. టంగుటూరు టోల్ ప్లాజా దగ్గర జరిగిన ధర్నా అనంతరం దుగ్గిరాల తిరుమలరావు అధ్యక్షతరన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గండినపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు గ్రాడ్యుటీ ఇవ్వాలని, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, క్యాష్ కౌంటర్ సమయాన్ని కుదించాలని, టూల్ కిట్స్ వెంటనే

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ఇవ్వాలని, మంచి నీటి సదుపాయం, భోజన సదుపాయం, వాటర్ సదుపాయం, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టంగుటూరు రాము, ఐఎపిటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మోహన్, టి.వెంకటరావు, కాశి పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ భీమా నాయక్

భార్యను చంపిన భర్త అరెస్టు

ప్రజాశక్తి-పామూరు

భార్యను చంపి పరారీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ భీమా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పామూరుకు చెందిన యాసారపు రమేష ఇంటిలో నిద్రిస్తున్న భార్యను రోకలి బండతో తలపై కొట్టగా ఆమె మృతి చెందింది. అనంతరం నిందితుడు పారిపోయాడు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి అన్న గంధం ప్రకాశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పామూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పామూరు సిఐ బీమా నాయక్ దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడిని పామూరు మండలం, కొతపల్లి గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. కేసును త్వరితగతిన చేధించిన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ఇంటర్ ఫెయిల్ కావడంతో

ఇల్లు విడిచి వచ్చిన విద్యార్థి

తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇంటర్‌లో ఫెయిలై ఓ విద్యార్థి ఇల్లు విడిచి అన్నమయ్య జిల్లా నుంచి ప్రకాశం జిల్లా శింగరాయకొండకు వచ్చి అనుమానంగా తిరుగుతుంటే పోలీసులు గమనించి ఆ విద్యార్థిని తల్లిదండ్రుల వద్దకు పంపించారు. అన్నమయ్య జిల్లాలోని రామాపురం మండలం, సరస్వతి పల్లి గ్రామానికి చెందిన బోనం శెట్టి నాగేంద్ర ఇంటర్మీడియట్ పరీక్షల్లో రెండు సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఇంట్లో చెబితే తల్లిదండ్రులు ఎక్కడ తిడతారోనని భయపడి తిరుపతికి వచ్చి తిరుపతిలో రైలు ఎక్కి శింగరాయకొండ రైల్వే స్టేషన్లో దిగాడు. అక్కడ కొందరు సీఐ కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీను అనే కానిస్టేబుల్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే కానిస్టేబుల్ శ్రీను అక్కడికి చేరుకొని విద్యార్థి బోనం శెట్టి నాగేంద్రతో మాట్లాడాడు. పూర్తి సమాచారం తెలుసుకొని పోలీస్ స్టేషనుకు తీసుకువచ్చారు. ఎస్సై బి.మహేంద్ర ఆధ్వర్యంలో ఆ విద్యార్థికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు సమాచారం తెలియజేశారు. దీంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులతో అన్నమయ్య జిల్లాకు వెళ్ళాడు.

అధికారులను విచారిస్తున్న డీఎల్‌పీవో

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై డీఎల్‌పీవో హనుమంతరావు బుధవారం కార్యాలయంలో సమగ్ర విచారణ చేపట్టారు. నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి పనులు చేపట్టకుండా నిధులు దుర్వినియోగం చేశారని గ్రామానికి చెందిన షేక్ రసూల్‌బాష ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఎల్‌పీవో హనుమమతరావు సర్పంచ్ గ్రేస్ రత్నకుమారీ, కార్యదర్శి కృష్ణమూర్తి, ఫిర్యాదుదారుడు రసూల్‌బాషల సమక్షంలో విచారణ చేపట్టారు. సీసీరోడ్లు, గ్రావెల్‌రోడ్లు, బోర్లు, డీప్‌బోర్లు, దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు తదితర పనులు చేపట్టామని సర్పంచ్ వివరించారు. అందుకు డీఎల్‌పీవో రికార్డును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఆధాంషఫీ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఏలూరి సాంబశివరావు

మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్‌తో ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు బుధవారం బేటి అయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమం తీరుతెన్నులు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పార్టీ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఇటీవల సీఎం చంద్రబాబు పర్యటన విజయ వంతం పట్ల మంత్రి లోకేష్ అభినందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 పథకం అమలు చేసిన విధానం పట్ల ప్రశంసించారు. గతంలో సీఎం చంద్రబాబు సమస్యలపై సానుకూలంగా స్పందించారని వివరించారు. ముఖ్య మంత్రి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు చర్యలు తీసుకుం టామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. చిన్నగంజాం, మోటు పల్లి సముద్ర తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు, ఓడల తయా రీ పరిశ్రమ, నేషనల్ హైవేలను కలుపుతూ నూతన రహదారులు, నూతన మార్కెట్ యార్డుల నిర్మాణం, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయం, ఆటోనగర్ నిర్మాణం అంశాలపై మంత్రితో చర్చించారు.

కలెక్టర్‌కు వింత పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

దారి కల్పించాలని వినతి

ప్రజాశక్తి - చీరాల

ఓడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారి 167ఎ నిర్మాణ పనుల్లో మండలంలోని విజనగర కాలనీ స్మశానవాటిక స్థలం కోల్పోవడమే కాకుండా రాకపోకలకు దారికూడా కోల్పోయామని, తమ కాలనీకి స్మశాన స్థలం, దారి సమకూర్చాలని కోరుతూ కలెక్టర్ జెవి మురళికి కాలనీ వాసులు బుధవారం వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పాటు సమయంలో 8 ఎకరాలు స్మశాన వాటికకు కేటాయించారని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న 'ఓడరేవు, పిడుగురాళ్ల 167ఎ జాతీయ రహదారి' తమ గ్రామం పక్కనుండి నిర్మాణం జరగడం వలన గ్రామానికి చెందిన స్మశానవాటిక స్థలం చాలావరకు జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోయినట్లు తెలిపారు. కార్యక్రమంలో తేళ్ల లక్ష్మీ ప్రసాద్, తేళ్ల దేవదానం, తేళ్ల ప్రసాద్, దుడ్డు ఏసుపాదం, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం, తాళ్లూరి రాజేష్, దుడ్డు వెంకటేశ్వర్లు, చుండూరి రమేష్ బాబు, తేళ్ల రాంబాబు, దుడ్డు విజయ భాస్కర్, నన్నిపాముల నాగేశ్వరరావు, చందోలు సురేష్ పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన సిద్ధార్థ విద్యార్థులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఐఐటిఈ అభ్యాస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి బి మ్యాట్, సి మ్యాట్, కె సాట్, ఆర్‌ఎంఎం ఆర్‌ఎస్‌ఎం పరీక్షల్లో స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 1, 2, 3వ ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ వేల్పూరు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిలో డి కీర్తన, డి సుబ్రహ్మణ్యం, జి జ్యోతిర్మయి ప్రదమ ర్యాంకు, బి జెస్సి, జి గాయత్రి, బి జస్వంత్, పి జోత్స్నకు సెకండ్ ర్యాంకు, ఎ అమృతకు తృతీయ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిర్ ఆడిటోరియంలో 11వ ఈ అభ్యాస మహోత్సవంలో అవార్డులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హెచ్‌ఎం వి భారతి, డి లక్ష్మి పాల్గొనినారు.

చేనేతలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. చేనేత కార్మికుల త్రిఫ్టు పండు వెంటనే విడుదల చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు రావాల్సిన రూ.156 కోట్ల బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి సహకార సంఘాలు పనిచేసేలా చూడాలని కోరారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి మార్గదర్శకాలు వెంటనే విడుదల చేసి అమలు చేయాలని డిమాండు చేశారు. వర్క్ షెడ్యూల్ నిర్మించుకున్న కార్మికులకు రావాల్సిన రెండో బిల్లు రూ.60 వేలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నా చేస్తున్న చేనేత నాయకులు

18 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, కౌలు రైతు సంఘం నాయకులు జి నాగరాజు, సిపిఎం నాయకులు పి మనోజ్, చేనేత కార్మికులు ఆకురాతి శ్రీనివాసరావు, తిరువీధుల రామసుబ్బారావు, తాడిపర్తి సత్యనారాయణ, ఎస్ గోపాలస్వామి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ లలితకుమారి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు పంచాయతీ పెదపాలెంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి చేతుల మీదుగా ఉపాధి హామీ పనులు బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ స్వయంగా కూలీలతో కలిసి కొంచెం సేపు ఉపాధి హామీ పనిచేసి కూలీలతో ముచ్చటించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎఎన్ఎంతో మాట్లాడి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పని ప్రదేశంలో అందుబాటులో ఉండేటట్లు చూస్తానని తెలిపారు. గత 3నెలల నుండి ఉపాధి హామీ కూలీలకు నగదు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సత్వరమే దినసరి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్లేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగశ్రీ పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని తోకలవానిపాలెం, తురకపాలెం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు సర్పంచ్ టి కృష్ణమోహన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై అనేక పోరాటాలు, ఆందోళనలు ఫలితంగా ఈ చట్టం సాధించుకున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రతిఏటా పథకాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పనులు లేని సమయంలో వలసలు నివారించడం కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ జె లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ టి కృష్ణమోహన్

ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులకు వీడ్కోలు సభ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎంబిఎ, ఎంసిఎ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభ బుధవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె జగదీశ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ శక్తి, యుక్తులను ధారపోసి లక్ష్య సాధనకు తీవ్రకృషి చేయాలని తెలిపారు. ఆధునిక టెక్నాలజీపై దృష్టిని సారించి ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎంసిఎ విభాగాధిపతి సిహెచ్ హరికిషన్, ఎంబిఎ విభాగాధిపతి ఆర్ ఇమ్మానియేల్ మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంబిఎ 2వ సంవత్సరం విద్యార్థి ఎస్ ఖాజావలి

విద్యార్థిని సన్మానిస్తున్న వనమ రామకృష్ణారావు

ఇటీవలి శ్రీనగర్‌లో జరిగిన ఇంటర్ యూనివర్సిటి స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో కాకినాడ జెఎన్‌టియు తరపున 93కెజిల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మొదటి స్థానంలో గెలిచిన సందర్భంగా ఎస్ ఖాజావలికి సన్మానంచేసి మేనేజ్‌మెట్ రూ.25వేల చెక్కు బహూకరించారు. డైరెక్టర్ డాక్టర్ సిఎస్ రావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని అనేక గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలికి నష్టపోయిన బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న, వరి, పొగాకు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, ఎస్‌కె మీరావలి, గంగినేని సత్యనారాయణ కోరారు. నష్టపోయిన పంటలను బుధవారం పరిశీలించారు. రైతులు తాము లక్షల్లో పెట్టుబడి పెట్టి పండించిన పంటలు వర్షానికి తడిసి నష్టపోయినట్లు తెలిపారు. వైట్ బర్లీ పొగాకు వేసిన రైతులు ఐటీసీ, జీపీఐ అలయన్స్ కంపినీలు కొనటం లేదని, ధరసరిగా ఇవ్వటం లేదని తెలిపారు. ప్రభుత్వ అధికారులు కలుగజేసుకొని తమ పంటను కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. వర్షానికి దెబ్బతిన్న బొప్పాయి,

ఎఒకు వినతి పత్రం ఇస్తున్న రైతు నాయకులు

మిర్చి, వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎఒకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బోడపాటి హనుమంతరావు, రాజారమేష్, వెళ్లంపల్లి ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వ్యవసాయ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి - అమృతలూరు

రైతులకు రాయితీపై ప్రభుత్వం అందించిన వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. మండలంలో 49 అప్లికేషన్లకు సంబంధించి రూ.24.49లక్షల విలు వైన పరికరాలకుగాను వ్యవసాయ శాఖ రూ.9.74లక్షల రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటిలో అమర్తలూరుకు రూ.35వేలు, తురిమెళ్ళ గ్రామానికి రూ1.38 లక్షలు రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. మండలంలో ఎస్సీ కేటగిరీలో ఆరుగురు రైతులకు రూ.1.24లక్షల రాయితీ అందజేసినట్లు తెలిపారు. వీటిలో 17 విత్తన గొర్రులు, ఏడు కల్టివేట ర్లు, రెండు బండ్‌ఫార్మర్లు, 19 తైవాన్ స్ప్రేయర్లు, ఒక్కొక్క రోటవేటర్, పవర్ టిల్లరు, బ్రష్ కట్టర్ అందజేసినట్లు తెలిపారు. వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి గంగాధర్, ఎంపిడిఒ శేషమాంబ, తహశీల్దారు నెహ్రూ బాబు ఉన్నారు.

గ్రీవెన్స్ లో అర్జీల స్వీకరిస్తున్న ఆనందబాబు

ప్రజావిజ్ఞప్తుల్లో వెల్లువెత్తిన వినతులు

ప్రజాశక్తి - అమృతలూరు

తెలుగుదేశం ఆదేశాల మేరకు ప్రతి బుధవారం నియోజకవర్గ కేంద్రాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించ నున్నట్లు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. దీనిలో భాగంగా అమర్తలూరు ఆర్య వైశ్య కల్యాణ మండపం నందు పబ్లిక్ గ్రీవెన్సెల్ ఏర్పాటు చేశారు. శాసన సభ్యులు నక్కా.ఆనంద బాబు ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. మండల ప్రజలు తమ సమస్యలను ఆయనకు వివరించారు. తక్షణం ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు

బార్ అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి - చీరాల

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్కంఠంగా జరిగాయి. అధ్యక్షునిగా గౌరవ రమేష్‌బాబు వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. వైస్ ప్రసిడెంట్‌గా బి విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎం రవి కుమార్, ట్రెజరర్ ఎన్ రామ కోటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ ఎస్ కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

క్విజ్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడులోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో పేర్ని సుబ్బయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్లింగ్ బి, సైన్స్ క్విజ్ విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. సైన్స్ క్విజ్ పోటీలో బూదవాడ, కొండమూరు, పంగులూరు పాఠశాలలకు దక్కగా, స్పెల్ బి పోటీలో రేణింగవరం, బూదవాడ, కొండ మంజులూరు, చందలూరు పాఠశాలల విద్యార్థులు గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వీరనారాయణ, మాజీ సర్పంచ్ తాటి సుబ్బారావు, ఎస్‌ఎంసి చైర్మన్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 17 ఏప్రిల్ 2025

సత్కరిస్తున్న మేయర్ గంగాడ సుజాత

'సాహితీ' సేవకులు అరుణ, అంకమ్మరావు

మేయర్ గంగాడ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా సాహితీ రంగానికి కషి చేస్తున్న నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అభినందనీయులని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పేర్కొన్నారు. ఇటీవల ఉగాది పురస్కారాలను అందుకున్న వారిని పలు సాహితీ సంస్థల సంయుక్త నిర్వహణలో మంగళవారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో సత్కరించారు. నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మేయర్ మాట్లాడారు. వీరిద్దరూ జిల్లాకే వన్నె తెచ్చిన సాహితీవేత్తలని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), కొల్లా నారాయణరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, డాక్టర్ బీరం సుందరరావు పాల్గొన్నారు. కె.బాలకోటయ్య ఆధ్వర్యంలో చందూ డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించచన నత్యాలు ఈకార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహుతులను అలరించాయి.

పొదిలి ఏఎంసీ చైర్మన్‌గా ఇమాంసా

ప్రజాశక్తి-పొదిలి

ఇమాంసా

పొదిలి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సయ్యద్ ఇమాంసా ఎంపికయ్యారు. ఎమ్మెల్యే కందులకు ముఖ్య అనుచరుడిగా ఇమాంసాకు గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా తనకు పదవి రావడానికి సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇమాంసా ఎంపిక పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైపాలెం ఏఎంసీ చైర్మన్‌గా 'చేకూరి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సుబ్బారావు

యర్రగొండపాలెం ఏఎంసీ చైర్మన్ పదవికి చేకూరి సుబ్బారావు ఎంపికయ్యారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్‌బాబు కీలకంగా వ్యవహరించడంతో ఈ పదవి సుబ్బారావుకు వరించింది. ప్రస్తుతం చేకూరి సుబ్బారావు యర్రగొండపాలెం మండల టిడిపి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సుబ్బారావు ఎఎంసీ చైర్మన్‌గా ఎంపిక చేపట్టడం పట్ల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-కనిగిరి

సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బాల్యవివాహాలు లేని జిల్లాగా ప్రకాశంను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా బుధవారం కనిగిరి ఎంపిడిఓ కార్యాలయంలో గర్భవతులకు నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయని, జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్ బాగుండాలని బంగారు బాల్యం పేరుతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గర్భవతులు, బాలింతలు ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ఎపి పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆడబిడ్డలకు గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం అయ్యేంత వరకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అనంతరం కలెక్టర్‌తో పాటు శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరు ప్రకాశం, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఓ హనుమంతరావు, ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ' ప్రాజెక్టుపై

ప్రజల్ని మరోసారి మోసగిస్తున్న ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం పట్ల స్పష్టత లేకుండా కూటమి ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసగిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి తెలిపారు. కనిగిరి పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం పట్ల స్పష్టత లేకుండా కూటమి ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసగిస్తుందని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల వైఫల్యం వల్ల వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికావడం లేదన్నారు. 2026 వరద సీజన్ నాటికి నీళ్లు ఇస్తామని చెప్పి వాయిదా వేయడం జరిగిందన్నారు. కనీసం వచ్చే వరద సీజన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రణాళిక ఉందో, లేదో ప్రకటించాలని ఏజెన్సీ సామర్థ్యంపై పర్యవేక్షణ కొరవడిందన్నారు. హెడ్ రెగ్యులేటరీ మొదటి టన్నెల్ ఫీడర్ కెనాల్ పనులను పూర్తి చేసేందుకు బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు రూ.1100 కోట్లు విడుదల చేయాలని కోరారు. ప్రాజెక్టు పూర్తి చేయడంపై అధికారిక, రాజకీయ పర్యవేక్షణ పట్ల స్పష్టత ఉండేలా చొరవ చూపాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ ప్రకటించి పనులు వేగవంతం చేయాలని శీతాకాలం బడ్జెట్ సమావేశాలలోపు ప్రాజెక్టును పూర్తి చేయకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని పాలకులు ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తూ మాట్లాడటం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పిసికేశవరావు, నాయకులు పిల్లి తిప్పారెడ్డి, నరేంద్ర, ఎస్కే బషీరా పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

సొంతింటి కల నెరవేర్చేందుకు అదనపు సాయం

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-కనిగిరి

గృహ నిర్మాణ లబ్ధిదారులకు యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసీ గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని, లబ్ధిదారులందరూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా తెలిపారు. బుధవారం కనిగిరి మున్సిపల్ పరిధిలోని అర్బన్ హౌసింగ్ కాలనీని ఆమె స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీలో జరుగుతున్న గహ నిర్మాణాల పురోగతి వివరాలను హౌసింగ్ శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ అర్బన్ హౌసింగ్ కాలనీలో 1390 ప్లాట్స్ వేయగా, 544 మందికి ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అందులో 128 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన ఇల్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో ఎపి పర్యటకాభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఎంపిడిఓ హనుమంతరావు, తహసీల్దార్ ఏవి రవిశంకర్, గహ నిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భర్త మరణించి అనాథ మారిన కుటుంబానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అండగా నిలబడింది. సంఘ అధ్యక్షులు మండవ మురళీకృష్ణ బాధిత కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఒంగోలు మండలం గుడిమెళ్ళపాడు గ్రామానికి చెందిన పొడపాటి వెంకటకష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతిచెందాడు. వెంకటకష్ణ మతితో ఆ కుటుంబం అనాథగా మారింది. వెంకటకష్ణ భార్య, వారి పిల్లల ఇబ్బందులను చూసిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం వారికి అండగా నిలబడింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకష్ణ మాట్లాడుతూ ఏ ఆధారం లేని వెంకటకష్ణ కుటుంబానికి సేవాసంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో పాటు చిన్న పిల్లల విద్యకు పూర్తి బాధ్యత వహిస్తామని పేర్కొన్నారు. నిలువ నీడ కూడా లేని వారి కుటుంబానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుతో మాట్లాడి గహ నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం కార్యదర్శి ఆలా హనుమంతరావు, డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రోన్లతో తీరంలో నిఘా

- బీచ్‌కు వచ్చే యాత్రికుల రక్షణకు పటిష్ట చర్యలు

- ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సూర్యలంక తీరం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

సముద్రతీరంలో నిఘా కోసం, యాత్రికుల భద్రత నిమిత్తం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. బుధవారం సూర్యలంక సముద్ర తీరంలోని భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రోన్ ఎగురవేసి సూర్యలంక సముద్ర తీర పరిసరాలను పరిశీలించారు. విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి, గజ ఈతగాళ్లకు విధి నిర్వహణలో పాటించవలసిన మెళకువలను తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.సముద్రంలో నిర్దిష్ట లోతు దాటి లోపలకి వెళ్లకుండా యాత్రికులను అప్రమత్తం చేస్తూ జెండాలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. యాత్రికులు బీచ్ పరిసరాల్లో వ్యవహరించవలసిన తీరును గురించి వివరిస్తూ సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత వేసవి సెలవుల్లో ఎక్కువ సంఖ్యలో యాత్రికులు సూర్యలంక సముద్రతీరానికి విహారయాత్రలకు వస్తుంటారన్నారు. దానిని దష్టిలో పెట్టుకొని సముద్రంలో లోతుకు వెళ్తున్న యాత్రికులను అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ ఉండాలన్నారు. గజఈతగాళ్లు, పోలీస్ సిబ్బంది లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్‌లను ధరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా యాత్రికులు అనుకోకుండా ప్రమాదానికి గురైతే వేగంగా స్పందించి సముద్రంలోకి వెళ్లి వారిని రక్షించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో యాత్రికులను మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సూర్యలంక బీచ్ పరిసరాలలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలన్నారు. మహిళా యాత్రికులు దుస్తులు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయించాలన్నారు. వాటి వద్ద మహిళ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

సమన్వయంతో అభివృద్ధి పనులు చేయాలి

ప్రజాశక్తి - పంగులూరు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపిడిఒకె స్వరూపరాణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి తేళ్ల నాగమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండలంలో రోడ్లు మెరుగుపడ్డాయని అన్నారు. కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులను విధిగా తీసుకోవాలని ఎఒ సుబ్బారెడ్డి సూచించారు. పశువుల భీమా పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బాల రాజేశ్వరి తెలిపారు. మండలంలో 12 మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఇఒ జి వీరాంజనేయులు తెలిపారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలని విద్యుత్ జెఇ ఆంజనేయులు కోరారు. ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఈఓఆర్డి సుమంత్ అన్నారు. నీటి ఎద్దడి తలెత్తకుండా మంచినీటి చెరువులు సాగర్ జలాలతో నింపుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శివయ్య సూచించారు. ఎఇ గడ్డం హనుమంతరావు, జడ్పిటిసి రాయిని ప్రమీల, ఎంపిటిసిలు, సర్పంచులు, ఎపిఒ సంతోషం, ఎపిఎం జ్యోతి ప్రసాద్, ఆర్ఐ శ్వేత, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, ఆర్టీసీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి

మాట్లాడుతున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

దళితుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - పర్చూరు

దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని టీడీపీ ఎస్సీ సెల్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు బేతపూడి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం పొందడం హర్షణీయమని పేర్కొన్నారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణలో గ్రూప్1లో 12 కులాలకు ఒక శాతం, గ్రూప్ 2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్ 3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ నాయకులు గద్దె అశోక్, లక్కేపోగు సుమన్, తమ్మలూరి అశోక్, కట్టెంపూడి డేవిడ్, వై బాబు, గద్దల చినవీరయ్య, మోషే, మోహనరావు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో రైతుకు ఆదాయం

ప్రజాశక్తి - బాపట్ల

ఆకు కూరలు, కూరగాయలు, పూలు, పండ్లు వంటి ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు ఆహార భద్రత కలుగుతుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి ప్రసూనారాణి అన్నారు. వ్యవసాయ కళాశాల్లో ఐసిఎఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా పట్టణ, పరిసరాల్లో చిన్న, సన్నకారు రైతుల కమతాల్లో పెంచదగిన ఉద్యాన పంటల సాగులో తీసుకోవలసిన మెళకువలు వివరించారు. నేలకు పచ్చదనంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆకుకూరలు, కూరగాయల సాగు రైతులకు ఆదాయ వనరుగా కల్పిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన విభాగాధిపతి వి శ్రీలత, ఎస్ రత్నకుమారి, కె సుశీల, ఎం సురేష్ కుమార్ పాల్గొన్నారు.

నిప్పంటించుకున్న మహిళ మృతి

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్ మాధవి (56)

పట్టణంలో ఓ మహిళ తనపై తాను పెట్రోల్ పోసుకొని, మరో వ్యక్తిపై పెట్రోలు పోసి నిప్పంటించుకున్నారు. ఇద్దరూ గాయాల పాలయ్యారు. ఇద్దరిలో మహిళ బుధవారం మృతి చెందారు. ఈనెల 11న స్థానిక రైల్వేస్టేషన్ ఎదురు ఓ ప్రైవేటు టికెట్ కౌంటరు వద్ద జరిగిన సంఘటనలో గాయాలపాలైన తులాబంధు లక్ష్మీనారాయణ హైదరాబాదు, నల్లమోతు మాధవి (56)ని గుంటూరు ఆసుపత్రులకు తరలించారు. గుంటూరులో చికిత్స పొందుతున్న మాధవి బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నిప్పంటించి, ఆపై తాను కాల్చుకొని, బాపట్లలో దారుణం అనే శీర్షికన ఈ నెల 12న ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్త పాఠకులకు విధితమే.

విద్యుత్ షాక్‌తో చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని దేశాయిపేట పంచాయితీ ఆనుమల్లి పేటలో బుధవారం తెల్లవారు జామున దూర గాలులతో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులకు కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వీస్ వైరు తెగిపడింది. పాలు తెచ్చుకునేందుకు సిద్ధమైన బొడ్డు మోహనరావు(64) అడ్డుగా పడి ఉన్న కరెంటు తీగను తొలగించే ప్రయత్నంలో చేతితో పట్టుకున్నాడు. అంతే షాక్‌తో క్షణాల్లో అక్కడికక్కడే విగత జీవుడై పడిపోయాడు. స్థానికులు గుర్తించి విద్యుత్ అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సర్వీస్ వైరును పరిశీలించారు. చేనేత కార్మికుడైన మృతుడు మోహనరావు మగ్గం నేస్తూ భార్య, ఇద్దరు పిల్లలను పోషిస్తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమతుల్య ఆహారం ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - పంగులూరు

గర్భవతులు పుష్టికరమైన ఆహారం తీసుకొని, ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని ఎంసిడిపిఒ కె స్వరూపరాణి, కృష్ణకుమారి అన్నారు. పోషణ్ పక్వాడ స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల సమావేశ హాల్లో ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు పరిధిలో బుధవారం నిర్వహించారు. హాజరైన తల్లులందరికీ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పంగులూరు సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, అంగన్‌వాడి సూపర్వైజర్లు ఇందిరమ్మ, అరుణాదేవి, రమాదేవి, పద్మజా, కొరిశపాడు, పంగులూరు, అద్దంకి మండలాల్లోని అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంకొల్లు : సమతుల్య ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సిడిపిఒ ఝాన్సీ అన్నారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా దగ్గుబాడు అంగన్‌వాడి సెంటర్ నందు బుధవారం పోషణ వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత పాల్గొన్నారు.

కారంచేడు : బాలింతలు వయసుకు తగ్గ సరైన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ తిరుమల శెట్టి ఝాన్సీ అన్నారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా మండలంలోని దగ్గుబాడు అంగన్‌వాడి సెంటర్ నందు పోషణ వేడుక బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత పాల్గొన్నారు.

అమృతలూరు : పోషణ పక్వాడా పక్షోత్సవంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మాచ్రు సెక్టార్ పరిధిలోని గోవాడలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ శాంతిశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పంగులూరులో పాల్గొన్న అంగన్‌వాడీలు

ప్రకృతి వ్యవసాయ దిగుబడులతో ఆరోగ్యం

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు రావాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వై రామకృష్ణ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలోని ఐసిడిఎస్ సమావేశ హాలు నందు ప్రకృతి వ్యవసాయంపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎఒ కాశీ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైరామకృష్ణ, జిల్లా అధికారి వాణిశ్రీ మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. చీరాల డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, హెచ్ఓ అలేఖ్య, ఇంచార్జ్ ఎడిఎ భాస్కరరావు, ఎపిఎం అంజిబాబు, డీపీయుఎం నందన పాల్గొన్నారు.

అద్దంకి : ప్రకృతి వ్యవసాయంతో లాభసాటిగా ఉంటుందని ఎడిఎ కె ధనరాజ్ అన్నారు. సమావేశంలో ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడారు. 365 రోజులు భూమిని పచ్చదనంతో ఉండేటట్లు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా ప్రధాన పంటకు 30 రోజులు ముందే నవధాన్యాలు భూమిలో చల్లుకొని పూత దశలో కలియదున్నుకోవాలని సూచించారు. ఎపిఎం కోటేశ్వరరావు, నరిశెట్టి రమేష్ బాబు, తొట్టెంపూడి సుభాష్ చంద్రబోస్‌ను ఘనంగా సత్కరించారు. ఎపి సిఎన్ఎఫ్ సిబ్బంది రవి కుమార్, అశోక్ కుమార్, కోకిల, నరేంద్ర పాల్గొన్నారు.

ఇంకొల్లు : మహిళా సమైక్య ఆవరణలో ప్రకృతి వ్యవసాయంపై బుధవారం అవగాహన కల్పించారు. సమావేశంలో వ్యవసాయ, వెలుగు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, పర్చూరు ఎడిఎ ఎన్ మోహన్‌రావు, ఎఒ పి వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో నవధాన్యాలు సాగు చేయాలని చెప్పారు. ఆదర్శ రైతులు బ్రహ్మారెడ్డి, రామిరెడ్డికి సన్మానం చేశారు. మార్కెటింగ్ ఎన్ఎఫ్ఎ శ్రీనివాసరావు, ఎంటి వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్చార్జి వెంకటస్వామి పాల్గొన్నారు.

గుండ్లకమ్మ వంతెనపై నీటిలోనే ప్రయాణం

ప్రజాశక్తి - అద్దంకి

గుండ్లకమ్మ వంతెనపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గుండ్లకమ్మపై రాకపోకలు సాగించటానికి 1983లో బ్రిడ్జి నిర్మాణం చేశారు. పశ్చిమ ప్రాంతానికి ఇబ్బందులు లేకుండా ప్రయాణించడానికి అప్పట్లో కరణం బలరామకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం చేశారు. ప్రస్తుతం గుండ్లకమ్మ బ్రిడ్జిపై అనేక గోతులు ఏర్పడ్డాయి. వర్షపు నీరు చేరితే నీరు పారుదల లేక వంతెనపై నిలిచాయి. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గతంలో బ్రిడ్జిపై పేర్కొన్న వ్యర్థాలు తొలగిస్తూ ఉంటారు. పర్యవేక్షణ లేకుండా పోయిందని ప్రజలు, వాహన దారులు ఆరోపిస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నీరు నిలవ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెనపై గుంటలు పూడ్చాలని కోరుతున్నారు.

గుండ్లకమ్మ బ్రిడ్జిపై నీరు నిలిచిన దృశ్యం

కందుకూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

వీరేశలింగం పంతులుకు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

సామాజిక రుగ్మతలు రూపుమాపటానికి వివేకవర్ధిని సాహితీ హిత బోధిని అనే పత్రిక స్థాపించి కందుకూరి వీరేశలింగం సమాజ హితం కోసం ఎంతగానో పోరాడారని ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అన్నారు. కందుకూరి వీరేశలింగం 177వ జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా సాహితీ భారతీయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కందుకూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రావూరి నరసింహ వర్మ, ఆదం షఫీ, దగ్గుమల్లి శామ్యూల్, మర్రి మాల్యాద్రిరావు, ఎం జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక శాఖ గ్రంథాలయంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు గ్రంథపాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగిన వ్యక్తి, నవయుగ వైతాళికులు, సంఘ సంస్కర్త, రచయిత అయిన కందుకూరి వీరేశలింగం పంతులని కొనియాడారు.

గ్యాస్ వినియోగంపై జాగ్రత్త

ప్రజాశక్తి - బాపట్ల

వంట గ్యాస్ ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలు అరికట్టేందుకు మహిళలు అత్యంత జాగ్రత్త తీసుకోవాలని అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజైన బుధవారం విజయ లక్ష్మీపురం భావన టవర్స్ సముదాయంలో మహిళలకు అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహిం చారు. వంట గ్యాస్, విద్యుత్ వల్ల జరిగే అగ్ని ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

రేపల్లె : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదం జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి సాంబశివరావు బుధవారం వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు డెమో ద్వారా ప్రజలకు వివరించారు.

అద్దంకి : అగ్ని ప్రమాదాలు చిన్నపాటివైనా నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తతో మంటలు ఆర్పినప్పుడే ఆస్తి, ప్రాణ నష్టాలు తగ్గుతాయని ఫైర్ ఆఫీసర్ జి వెంకట్రావు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీనగర్‌లోని సుధీర్ అపార్ట్మెంట్లో మహిళలకు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారులు చంద్రశేఖర్, కోటేశ్వరరావు, రమణయ్య, బాలకృష్ణ, అపార్ట్మెంట్లోని మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని డిఎస్ పద్మావతి అధ్యక్షతన నియోజక వర్గంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో చీరాల డిప్యూటీ డిఇఒ డి గంగాధరరావు మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రొఫైల్ సిద్ధంగా ఉండాలని అన్నారు. పాఠశాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని తరువాత తరగతికి ప్రమోట్ చేసి ట్రాన్సిషన్ 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఈనెల 21 నుండి ప్రతి విద్యార్థి ప్రమోట్ చేయబడిన తరగతిలో కూర్చున్నట్లు హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాల సమీక్షలో పార్శ్వ ప్రణాళిక, సిలబస్, నోట్స్ కరెక్షన్, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు నమోదు చేయాలని చెప్పారు. విద్యాంజలి పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని చెప్పారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పాఠశాల పున ప్రారంభం నాటికి అపార్ ఐడి ఉండునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాల్లో గణిత, సైన్స్, సోషల్ క్లబ్‌లతో పాటు ఎనర్జీ క్లబ్, ఈగల్ క్లబ్, ఎకో క్లబ్ నిర్వహించాలని అన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీల గురించి బొమ్మనంపాడు ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసమూర్తి, చక్రాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు వివరించారు.

చిల్డ్రన్స్ హెూం బాలికల వసతి గృహాలను తనిఖీ

బాలికల వసతిగృహాల్లో తనిఖీ

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 15వ వార్డులోని శ్రీ అభ్యుదయ సేవా సంఘం చిల్డ్రన్ హెూం, 16వ వార్డులో నిజాంపట్నం రోడ్డులో గల ఎఐఎం బాలికల వసతి గృహాలను ఉమ్మడి గుంటూరు జిల్లాల న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జియావుద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. ఆయా వసతి గృహాల్లో రికార్డులు, వంట, విద్యార్థులు నిద్రించే గదులు, ఆయాలు, వంట మాస్టర్లను పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లోని ప్రతి గదిని జడ్జి తనిఖీ చేశారు. సిసి కెమెరాలు ఏర్పాటు గురించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య, భోజన వసతులు, మెనూ, టాయిలెట్స్ పరిశీలించారు. భోజన వసతి, మౌలిక వసతులు కల్పించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని హాస్టల్ వార్డెన్లకు సూచించారు. కార్యక్రమంలో చెన్ను నాగమల్లేశ్వరరావు, రాచాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దేపల్లి పాఠశాల రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పాఠశాలల వార్షిక తనిఖీల్లో భాగంగా ఎంఇఒ పులి లాజర్ అద్దేపల్లిలోని హెచ్ఇ పాఠశాల రికార్డులు బుధవారం పరిశీలించారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి వార్షిక తనిఖీ చేపట్టి పాఠశాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ఖర్చు చేసిన విధానం, జమా, ఖర్చులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నెలవారి హాజరు పట్టిక, ఉపాధ్యాయుల సంతకాలు ఇతర అంశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల పథకాలు పాఠశాలకు సంబంధించిన వాటిని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం వై రమకుమారి, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరంకు చెందిన వైసీపీ నాయకులు ఈదా శ్రీనివాసరెడ్డి గ్రామంలోని తన షెడ్డులో కొన్ని గేదెలతో డెయిరీ ఫారం నిర్వహిస్తున్నారు. ఆ డైరీ ఫారంలో పని చేసేందుకు బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలోని హల్దీచాప్ర గ్రామానికి చెందిన మనోజ్ రాయ్ కుమారుడు(22) బికాస్ జాదవ్, మరికొంత మంది యువకులతో కలిసి పని చేస్తున్నారు. రోజువారి పనిలో బాగంగా బుధవారం సాయంత్రం డైరీ ఫారం షెడ్డులో ఏర్పాటు చేసిన గేదెల మేత కరెంట్ మిషన్‌పై మేత కట్ చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బికాస్ జాదవ్ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పట్టణ సిఐ ఎ సుబ్బరాజు, ఎస్ఐ ఖాదర్ భాషా ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

బి నాగేశ్వరరావు (36)

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా రోడ్డు మీదకు టాటా ఎసి వాహనం రావడంతో ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పొన్నపల్లి గ్రామంలో బుదవారం జరిగింది. గుల్లపల్లికి చెందిన బట్టు నాగేశ్వరరావు (36) అదే గ్రామానికి చెందిన దామర్ల శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై పొన్నపల్లి వైపు వెళుతుండగా సమీపంలోని వాటర్ సర్వీసింగ్ సెంటర్ నుండి టాటా ఎసి వాహనం రహదారిపైకి రావడంతో ఢీ కొని నాగేశ్వరరావు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దామర్ల శ్రీనివాసరావుకు గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇంటి దిక్కు కోల్పోవడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు. చెరుకుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అకాల వర్షానికి ఇబ్బందులు పడ్డ రైతులు

- తడిసిన పొగాకు, మిర్చి కల్లాలు
- పట్టల కోసం పరుగులు తీసిన రైతులు

ప్లాస్టిక్ పరదాలు కొనుగోలు చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలో కురిసిన అకాల వర్షానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం వేకువ జామున కురిసిన వర్షం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేసింది. అన్ని గ్రామాల రైతులని నానా అవస్థలకు గురిచేసింది. అకాల వర్షంతో రైతాంగంలో ఏమి చేయాలో తోచని పరిస్థితి ఏర్పడింది. కరెంట్ పోయింది. చీకట్లోనే రైతులు కష్టాలు పడ్డారు. వర్షం రైతులను ఉరుకులు పరుగులు పెట్టించింది. వర్షానికి తమ పంటలు ఎక్కడ తడిసి పోతాయోని రైతులు ఆందోళన చెందారు. పొగాకు, మిర్చి సాగు చేసిన రైతులు పొగాకు తాళ్లు, మిర్చి కల్లాలు తడవకుండా పరదాల కోసం ఉరుకులు పరుగులు పెట్టారు. కొన్నిచోట్ల పొలంలో ఆరబెట్టిన పొగాకు తాళ్లు తడవడంతో నాణ్యత తగ్గిపోతుందని ఆందోళన చెందారు. అసలే రేటు అంతంతమాత్రంగా ఉండటం, కొనుగోళ్లు లేకని పరిస్థితుల్లో తడిసిన తాళ్లు ఏ విధంగా అమ్ముకోవాలో అర్థం కాని పరిస్థితి. ఈ ఏడాది మిర్చి సాగు చేసినప్పటికీ దిగుబడి అంత మాత్రంగా వచ్చిందని, అది కాస్త వర్షానికి తడవడం వల్ల తాలు కాయలుగా మారే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రైతులు పరుగులు మీద ప్లాస్టిక్ పరదాలు కొనుగోలు చేశారు. ప్లాస్టిక్ పరదాలకు డిమాండ్ పెరిగింది. దీంతో వ్యాపారస్తులు ప్లాస్టిక్ పరదాల రేట్లు పెంచారని రైతులకు విమర్శిస్తున్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా అకాల వర్షం మనోవేదనకు గురిచేసింది.

మిర్చి కల్లాలపై కప్పిన రదాలు

మద్దతు ధర ఇవ్వలేకపోవడం చేతగానితనం

మాజీ మంత్రి మేరుగ నాగార్జున

మాట్లాడుతున్న మాజీ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వలేకపోవడంతో రైతులు, కౌలు రైతులు పంటలను తక్కువ రేటుకు అమ్ముకునే పరిస్థితి రావడంతో తీసుకున్న అప్పులు తీరే మార్గం లేక రైతుల పరిస్థితి దారుణంగా మారిందని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతుల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సమస్యలు గాలికి వదిలేసిందని ఆరోపించారు. పొగాకు కంపెనీలు రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు తక్కువ ధరకు కొనుగోలు చేయడానికి సిండికేట్‌గా మారి మోసం చేస్తున్నాయని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొనకపోతే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రైతు సాధికారత నిధి ఏర్పాటు చేసి పంట నష్టపోయిన రైతులకు ఆపన్నహస్తం అందించినట్లు తెలిపారు. ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతుల ప్రయోజనం కోసం ఏమి చేసాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వైసిపి ప్రభుత్వంలో అమలు చేసినట్లుగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మార్టూరు ప్రాంతంలో గతరాత్రి అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. కలెక్టర్‌తో ఫోనులో విషయం తెలుపడంతో స్పందించిన కలెక్టర్ అధికారులను పంపించి నష్టపరిహారం అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారు.

వైసిపి కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చామని వైసిపి కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తమ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు కనీసం స్టేషన్‌లోకి రానివ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

పచ్చరొట్ట విత్తనాల కిట్లు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ విభాగానికి సంబంధించి నీలం ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో పీఎండీఎస్ కిట్లను తయారు చేశారు. 20రకాల విత్తనాలతో 150 కిట్లు తయారు చేసి రైతులకు బుధవారం అందజేశారు. వెల్లటూరు క్లస్టర్ ఇంచార్జ్ మోటూరి శ్రీనివాసరావు, సర్పంచ్ బొజ్జ రవి, నీటి సంఘ సభ్యులు కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నివాస గృహాల తనిఖీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీ కొనిజేటి రోశయ్య చేనేతపురి కాలనీ, తత్త్క్షేత్రం నందు రెవెన్యూ అధికారుల బృందాలు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు పార్వతి విఆర్ఓ, విలేజి సర్వేర్లకు పలు సూచనలు చేశారు. నివాస గృహాల్లో ఉన్న వ్యక్తులు రెవెన్యూ రికార్డుల్లో ఉన్న పేర్లు సరి చూసుకున్నారు. 2వేల ప్లాట్లకు 600 ప్లాట్లను తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒలు, విలేజ్ సర్వేర్లు పాల్గొన్నారు.

అగ్ని పమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని మురుకొండపాడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని పమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలు బెజ్జం ఉషారాణి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు రూ.5వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. అగ్నిప్రమాదంలో కట్టు బట్టలతో మిగిలిన కుటుంబాన్ని ప్రతి ఒక్కరు సహాయం అందించి ఆదుకోవాలని యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు కోరారు. ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారంతో బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. రాత్రి సమయంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ బాధితులు తిరిగి గూడు నిలబెట్టుకునేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, నరాలశెట్టి నాగరాజు, మద్దిబోయిన గోపి, నల్లపాటి కిషోర్, యర్రంశెట్టి పవన్, బండ్రెడ్డి అంకమ్మరావు, పులిపాటి రాజు, యాశం రాజా రమేష్, సుబ్బారావు, శ్రీను పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ శివ నారాయణ

చెత్త నుండి సంపద సృష్టించాలి

ప్రజాశక్తి - చీరాల

చెత్త నుండి సంపద సృష్టించవచ్చుని, ఆ దిశగా ఆరోగ్యకరమైన సమాజం కోసం వ్యర్థాల నిర్వహణ ముఖ్యమని డిఎల్‌పిఓ శివనారాయణ అన్నారు. కొత్తపేట పంచాయితీ ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ల వద్ద ఈ నెల 21న చిన్నగంజాం, 22, 23 చీరాల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి బి రమేష్ బాబు ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని తొమ్మిది పంచాయతీల కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బందికి చెత్త నుండి సంపద తయారీ విధానంపై రెండు రోజుల శిక్షణలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. నిర్మాణంలో ఆగిపోయిన కేంద్రాల్లో మిగిలిన పనులు పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో వేటపాలెం ఎంపిడిఒ రాజేష్, డిప్యూటీ ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న బండ్ల అంకయ్య

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక బిబిహెచ్ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యా సంస్థల అధ్యక్షులు లెఫ్టినెంట్ కల్నల్ బండ్ల అంకయ్య తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బుధవారం అభినందించారు. ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థులకు రూ.4 వేలు, సెకండ్ ప్లేస్ సాధించిన వారికి రూ.2వేలు, తృతీయ స్థానం వచ్చిన విద్యార్థికి రూ.వెయ్యి నగదు బహుమతి అందించారు. అన్ని గ్రూపుల విద్యార్థులకు కలిపి రూ.21 వేల నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ చల్ల వాసుదేవరావు, వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు, జాయింట్ సెక్రెటరీ బండ్ల రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి- సంతమాగులూరు

బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మహిళా పోలీసు మహాలక్ష్మి, ఆమీన్, సుమన తెలిపారు. మండలంలోని ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో చదువుతున్న విద్యార్థినిలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డిజిటల్ బోర్డుపై బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్సో చట్టం కింద శిక్షలు పడే అవకాశం ఉందని అన్నారు. హెచ్ఎం ధారా బాలయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఇరిగేషన్,ఆర్. డబ్ల్యూ ఎస్ శాఖ ఏఈలు, డి ఇ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు అన్ని మండల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వాటర్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ల వివరాలు మరియు వాటిలోని నీటిమట్టాల విషయమై కె డబ్ల్యూ డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. బాపట్ల సమ్మర్ స్టోరేజ్ లోని నీరు వారం రోజులు పాటు మాత్రమే అవసరాలకు సరిపోతాయని, రేపల్లెలోని సమ్మర్ స్టోరేజ్ లోని నీరు ఒక మాసం పాటు, చీరాల సమ్మర్ స్టోరేజ్ లోని నీరు 120 రోజులు పాటు అవసరాలకు సరిపోతాయని మున్సిపల్ కమిషనర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఏఈ లు, డి ఇ లు, వీక్షణ ద్వారా రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు, అద్దంకి, రేపల్లె మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

నీటి తీరువా బకాయిలు రూ.15.46 కోట్లు

నీటి తీరువా చెల్లింపులతో కలిగే బహుళ ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ అంశాలపై ఆర్డిఓలు, తహశీల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. రైతులను చైతన్యపరచి నీటి తీరువా వసూలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 3.30 లక్షల మంది రైతులు నీటి తీరువా పరిధిలోకి వస్తున్నారని చెప్పారు. వీరి నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గత బకాయిలతో కలిపి నీటి తీరువా రూ.15.46 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రూ.2.26 కోట్లు మాత్రమే వసూలు చేయడమేమిటని అధికారులను ప్రశ్నించారు. ఆర్డిఓలు, తహసిల్దార్ ల పర్యవేక్షణ లోపంతోనే పన్ను వసూలు జరగడం లేదన్నారు. సమావేశంలో జిల్లా జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్కు అర్జీ ఇస్తున్న నేతలు

వేతన బకాయిలు చెల్లించాలి..

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మున్సిపల్ వర్కర్ల వేతనబకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్సఅండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. బుధవారం నాడు వేతన బకాయిలు విడుదల చేయాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద రెండో రోజూ ధర్నా చేపట్టారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు జి నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ డి కొండయ్య మాట్లాడుతూ పది రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కె గోపి, భారతి ,మరియమ్మ, కమల ,కె వంశీ, జేమ్స్, కె పద్మ తదితరులు పాల్గొన్నారు.

డాగ్స్క్వాడ్ను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

కేసుల ఛేదనలో జాగిలాలు కీలకం: ఎస్పీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని ఎస్పి ఏఆర్ దామోదర్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని డాగ్ స్క్వాడ్ యూనిట్ ను ఎస్పి సందర్శించి, డాగ్ స్క్వాడ్ యూనిట్ పరిసరాలను, అక్కడ ఉన్న వివిధ జాగిలాలను, వాటి గదులను, అందించే ఆహారాన్ని, వాటికి ఉపయోగించే వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. జాగిలాలకు సంబంధించిన పలు విషయాలపై డాగ్ హ్యాండ్లర్స్ ఎస్పికి వివరించారు. ఎస్పి వెంట ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పి శ్రీనివాసరావు ఉన్నారు.

పిహెచ్సిలలో వైద్యులు

సేవల్లో ఐకాన్గా నిలవాలి

- ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడి పనిచేయాలి
- వైద్యాధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు మెరుగైన సేవలు అందిస్తూ.. వాటికి ఐకాన్గా నిలవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. వైద్యశాఖ పై బుధవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చితే ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. ఈవిషయాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందని, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి పని చేయాలని వైద్యులను ఆదేశించారు. ఈ దిశగా తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందితో ప్రతివారం సమీక్షిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిఎం,హెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎం,హెచ్ఒలు ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పి.హేమంత్కుమార్, డిఐఒ పద్మజ, మండల వైద్యాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు సంభవించకుండా చర్యలు

వైద్యాధికారులకు కలెక్టర్ వెంకట మురళి ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాతా శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గత సంవత్సరం ఆగస్టు మాసంలో సంభవించిన 2 ప్రసవ మరణాలపై జిల్లా కలెక్టర్ మాతా శిశు మరణాల కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. నిడమానూరు గ్రామానికి చెందిన మానికల లక్ష్మి చీరాల ఏరియా ఆసుపత్రిలో ప్రసవం అనంతరం అత్యవసర పరిస్థితుల్లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని డాక్టర్లు జిల్లా కలెక్టర్కు వివరించారు. లక్ష్మికి వైద్యం అందించడంలో తీసుకున్న చర్యలపై ఆయన అసహనం వ్యక్తపరిచారు. ఈ మరణానికి సంబంధించి వైద్యం అందించిన డాక్టర్లు ఇతర సిబ్బందిపై తగు చర్యలను తీసుకోవాలని అందుకు సంబంధించి నివేదిక తయారు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కారుమూరి ఆషా అనే మహిళ మరణంపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆషా రేపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గతేడాది ఆగస్టు 11న డెలివరీ అయి డిశ్చార్జి అయిందని, అదే నెల 19న డయేరియా వ్యాధితో ఆసుపత్రిలో చేరి 20న మరణించారని ఇది ప్రెగ్నెన్సీ మరణం కాదని రేపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డాక్టర్ రామకష్ణ, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, పబ్లిక్ హెల్త్ నర్సులు, హెల్త్ ప్రోగ్రామర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రాహుల్గాంధీకి భయపడుతున్న మోడీ

బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

దేశంలో కాంగ్రెస్ అగ్ర నేతలపై కేంద్ర ప్రభుత్వం ఛార్జ్షీట్ నమోదు చేసిందనని, రాహుల్ గాంధీకి ప్రధాని మోడీ భయపడుతున్నారని డిసిసి అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన చార్జ్షీట్ను ఖండిస్తూ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.నాగలక్ష్మి, కెకెసి రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కష్ణ రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ బిఆర్ గౌస్, కొండపి కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ పాల్గొన్నారు.

ఏకేయూ విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అఖిల భారత స్థాయిలో కర్నాటక లోని 'నార్త్ బెంగుళూరు యూనివర్శిటీ నిర్వహిస్తున్న 'ఆల్ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పెన్ కాక్ సిలాట్' పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ విద్యార్థి కె.ప్రేమ్కుమార్ బంగారు పతకాన్ని సాధించారు. ఈ నెల 14 నుంచి నార్త్ బెంగుళూరు యూనివర్సిటీలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న అంశం తెలిసిందే. ప్రేమ్ కుమార్ ఆరంభం నుంచి తన ఆటలో క్రీడా నైపుణ్యాన్ని, అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి బుధవారం నాడు మీడియాకు తెలియజేశారు.

చిన్న కొత్తగొల్లపాలెం గ్రామాభివృద్ధికి చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-చినగంజాం, బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చినగంజాం మండలం చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో పర్యటించిన సమయంలో ఇచ్చాన హామీల మేరకు గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో రూ.3.67కోట్లతో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. సీఎంకి ప్రజలిచ్చిన అర్జీలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శరవేగంగా సర్వే పూర్తి చేసి, పంచాయితీలో తీర్మానాల అనంతరం సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మించాలని పిఆర్ ఈఇని ఆదేశించారు. 17 గహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని త్వరగా నిర్మించాలన్నారు. మూడు గహాలకు నాలుగు రోజుల క్రితమే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. పర్చూరు నియోజకవర్గంలో ఆరు సబ్ స్టేషన్లు కావాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయని వాటికి భూమి గుర్తించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వాలని ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన వారందరికీ త్వరలోనే పింఛన్లు వస్తాయన్నారు. అంబేద్కర్ సామాజిక భవనాలు కావాలని మార్టూరు, చినగంజాం, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల నుంచి అర్జీదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రాల ద్వారా కోరినట్లు చెప్పారు. అంబేద్కర్ సామాజిక భవనాల కొరకు అవసరమైన భూమిని రెండు రోజుల్లో గుర్తించాలని ఆర్డిఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపివో కె శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి